స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 93

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 157 :: హైదరాబాద్, శుక్రవారము 16 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101436

జగద్గురు శ్రీ శంకరాచార్యులు

హైదరాబాద్, జూన్ 15

శృంగేరి శారదా పీఠానికి చెందిన జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామి గత ఒక వారంరోజుల పాటు హైదరాబాద్‌లో గడుపుటకు జూన్ 20 తేదీన విచ్చేయుచున్నారు.

స్వామీజీ యిచట యున్నప్పుడు వారికై చేయాల్సిన ఏర్పాట్లను గూర్చి నిన్న నల్లకుంటలోని శంకరమఠంలో చర్చించ బడింది. శ్రీ రందుపెంటయ్య అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం కూడ ఏర్పాటయింది.

వేలం అమ్మకం

సికింద్రాబాద్, మారేడ్పల్లిలోని బ్రూంటెక్ కూడలిలో బ్రూక్ బాండ్ టీ ఆఫీసు ఎదుటగల 8-8-14 నెంబరు బంగ్లా అన్ని సౌకర్యములతో వున్నట్టి దానిని 18-6-1961 ఆదివారం ఉదయం 10-0 గం. తరి వేలంలో అమ్మి స్వాధీన పరచబడును, ఈ అవకాశమును పోగొట్టుకోకండి.

బద్రీవిశాల్, గవర్నమెంట్ అండ్ పబ్లిక్
ఆక్షనీర్స్, సుల్తాన్‌బజార్ - హైద్రాబాద్.

క్రొత్తగా 28 వేలమంది ఉపాధ్యాయుల నియామకం

వరకట్న నిషేధ చట్టంలోని లోపాలు

సవరింపబడే వరకు ఉద్యమం కొనసాగించ భారతీయ మహిళల జాతీయ సమాఖ్య కార్యనిర్వాహక వర్గ తీర్మానం

హైదరాబాదు, జూన్ 15

భారతీయమహిళల జాతీయ సమాఖ్య కార్యనిర్వాహక వర్గం ఒక తీర్మానము ద్వారా పార్లమెంటు సంయుక్త సమావేశములో వరకట్న నిషేధ బిల్లు నామోదించినందుకు సంతృప్తిని వెల్లడించింది. రెండు రోజుల పాటు ఇచట జరిగిన యీసమావేశం నిన్నటితో అంతమైనది.

"వరకట్నమును యిచ్చుటగాని, పుచ్చుకొనుటగాని నేరముగా పరిగణింపబడుట యిదే మొదటి పర్యాయము. వరకట్న నిషేధ చట్టములో యెన్నో లోటుపాట్లుండుట సమాఖ్యకు తెలుసు. ప్రత్యేకముగా వరకట్నమునకు ఇచ్చినవిరాళచనము క్రింద బహుమానాలని రొక్కము, ఆభరణాలు [illegible] ఆపాకారముంది"అని సమాఖ్య తీర్మానములో పేర్కొన్నది.

వరకట్న నిషేధ చట్టాన్ని ఆమోదింప జేయుటకు మహిళా సంఘాలన్నీ ఉద్యమము సాగించి తుదకు విజయము చేకూర్చినందుకు మహిళా సమాఖ్య కార్యనిర్వాహక వర్గము వాటి నభినందించింది.

చట్టములోని అంశాలను క్రమంగా అమలు పరచునట్లు మహిళా సంస్థలు వరకట్నమిచ్చి పుచ్చుకొను వివాహాలను బహిష్కరించాలని, కట్నములేని వివాహాలను ప్రోత్సహించాలని, వరకట్న ప్రభావములకు సరియగు మహిళలకు, వారి కుటుంబాలకు సహాయపడాలని జాతీయ సమాఖ్య కార్యనిర్వాహక వర్గము దాని సంస్థలకు ఆదేశాలిచ్చింది.

ప్రభుత్వము వరకట్న నిషేధ చట్టాన్ని ప్రచురించి వరకట్నము వల్ల కలిగెడు చెడుగును ప్రజలకు తెలియ జేయాలని కార్యనిర్వాహక వర్గము కోరింది.

చట్టములోని లోటుపాటులను సవరించు వరకు ఉద్యమము సాగించ కార్యనిర్వాహక వర్గము నిర్ణయించింది.

(చివర పేజీ చూడుడు)

ఎన్నికలకై ఫార్వర్డ్ బ్లాక్ వైఖరి

జేతుల్ సమావేశంలో గైకొన్న నిర్ణయం

నాగపూర్, జూన్ 15

రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించే ఉద్దేశంతో పరస్పరం అంగీకరింపబడిన సాధారణ కార్యక్రమం ఆధారంగా వివిధ వామపక్షాలు, రాజకీయ శక్తుల ఐక్యఫ్రంట్ ఏర్పాటుకు ప్రయత్నించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాకు కేంద్ర కమిటీ నిర్ణయించింది.

మధ్యప్రదేశ్‌లోని జేతుల్ జిల్లాలో ఫార్వర్డ్ బ్లాక్ కేంద్ర కమిటీ మూడు దినాల సమావేశం ఆదివారంనాడు ముగిసింది.

ఫార్వర్డ్బ్లాకు అధ్యక్షుడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సభ్యుడునగు శ్రీ హేమంత కుమార్ బోస్ అధ్యక్షత వహించారు.

ఆగస్టు ఆరు వారంలోనో సెప్టెంబరు మూడవ వారంలోనో ఢిల్లీలో ఫార్వర్డు బ్లాక్ సమావేశాలు జరపాలని నిర్ణయ గైకొనబడింది.

అస్సాంలో బెంగాలీని కూడా అధికార భాషగా గుర్తించాలని, బస్తర్ కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలనీ తీర్మానించబడింది.

ఆంధ్రయూనివర్సిటీలో అణుశక్తి పరిశోధన కేంద్రం ఏర్పాటు

ధనాభావం కారణంగా వాయిదా

హైదరాబాదు, జూన్ 15

ఆంధ్ర యూనివర్సిటీలో అణు పరిశోధన కేంద్రం యీ సంవత్సరం నుండి ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను ధనాభావంవల్ల విరమించుకున్నట్లు యిక్కడ తెలియవచ్చింది.

ఆంధ్ర యూనివర్సిటీలో అణుశక్తికి సంబంధించిన భౌతిక శాస్త్ర శాఖ పనిచేస్తున్నది. ఈ శాఖ క్రిందనే అణు పరిశోధన కేంద్రం ప్రారంభించాలని ఆలోచన జరిగింది. కాని ధనాభావంవల్ల అది విరమింపబడింది.

ఈ అణు పరిశోధన కేంద్రం ఏర్పాటు కావాలంటే విద్యాశాఖ నుండి 35 లక్షలు, వైద్యశాఖ నుండి 15 నుండి 20 లక్షలవరకూ ధనం కేటాయింపు జరగాలి. ఇంతేకాక యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కూడా కొంతధనం ఇవ్వాల్సివస్తుంది.

వర్తమాన బడ్జెటులో యిందుకై ఏమీ కేటాయింపు జరుగలేదు.

ఈ పథకం అమలు కాకపోవడానికి ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సెలర్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడునగు డా॥ కృష్ణ చనిపోవడం కూడా ఒక కారణమని తెలుస్తున్నది.

25 గురు పోలీసులకు బహుమతులు

ఇండ్లనుపరిశుభ్రంగా ఉంచడానికి నిర్వహించిన పోటీలో

హైదరాబాద్, జూన్ 15

పేట్లబుర్జ్ పోలీస్ లైన్లలో నిన్న సాయంత్రము జరిగిన ఒక సమావేశములో శ్రీమతి లక్ష్మీనంబియార్ 25 మంది పోలీస్ కానిస్టేబుల్స్‌కు తదితరులకు బహుమతులిచ్చారు

పోలీసు కానిస్టేబుల్స్ తమ గృహాలను పరిశుభ్రముగా ఉంచడములో పోటీ నిర్వహించబడి యీ బహుమతులు పంచబడ్డాయి.

ఐ. జి. పి. శ్రీ ఎ. కె. కె. నంబియార్, డి. ఐ. జి. శ్రీ ప్రహ్లాదసింగ్, నగర పోలీసుకమీషనర్ శ్రీ సాతూర్ ప్రభృతులు హాజరయ్యారు.

ఈ పరిశుభ్రతాపోటీ పోలీసు సంక్షేమ సంఘముచే ఏర్పాటు చేయబడింది.

జర్మనీ సమస్య

పాశ్చాత్య అగ్రరాజ్యత్రయ సమాలోచనలు

వాషింగ్‌టన్, జూన్ 15

రష్యా ప్రధాని కృశ్చేవ్, అమెరికా అధ్యక్షుడు కెన్నడీకి అందజేసిన జర్మనీ సమస్యకు చెందిన మెమోరాండముపై బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాల మధ్య సమాలోచనలు బహుళాగురువారంనాడు ప్రారంభం కాగలవని తెలుస్తున్నది.

గుర్రపుపందెములవార్తల ప్రచురణపై కంట్రోల్

సింహళంలో బిల్లు ఆమోదం

కొలంబో, జూన్ 15

గుర్రపు పందెముల వార్తల ప్రచురణపై కంట్రోలును విధించగల అధికార బిల్లును గతరాత్రి సింహళ సెనేటు ఆమోదించింది. ఇది ఇక గవర్నర్ జనరల్ ఆమోదాన్ని పొంది చట్టంగా అమల్లోకి వస్తుంది.

మూడవ పరిణామిక కాలంలో నిర్బంధవిద్యాస్కీము అమలుకై

16 లక్షల విద్యార్థులు పాఠశాలల్లో చేర్చుకోబడగలరని రాష్ట్ర విద్యా మంత్రి వివరణ

హైదరాబాద్, జూన్ 15

6-7 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు వర్తమాన విద్యా సంవత్సరంలో నిర్బంధ ప్రాథమిక విద్యాబోధనను అమలు పరచుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభి రామారావు నేడు ఈవిషయాన్ని ప్రకటించారు. ఈనెల 17 నుండి జరుపబడే ప్రాథమిక విద్యా వారోత్సవ సందర్భంగా విడుదలచేసిన పత్రికా ప్రకటనలో ఈ నిర్బంధవిద్యా స్కీము 1962-63 లో 6-3 సంవత్సరాల బాల బాలికలకు 1963-64లో 6-9 సంవత్సరాల వారికి 1964-65లో 6-10 సంవత్సరాలవారికి 1965-66లో 6-11 సంవత్సరాల వారికి వర్తింపచేయబడగలదని మూడవ ప్రణాళికాంతంవరకు 6-11 సంవత్సరాల వయస్సు బాలబాలికలకు నిర్బంధ ప్రాథమిక విద్యా స్కీము వర్తింపచేయబడగలదని వివరించబడినది.

ఈ స్కీము అమలుకు తీసుకోబడుతున్న చర్యల పేర్కొంటూ రాష్ట్ర విద్యామంత్రి స్కూళ్లులేని చోట్ల స్కూళ్ళు తెరవడం స్కూళ్ళు ఉన్నచోటఆదనముగా ఉపాధ్యాయుల నియామకం జరుగుతుందన్నారు. ఒకటి నుండి 5వ తరగతులలో అదనముగా 16 లక్షల విద్యార్థుల చేర్చుకోవడానికి 28 వేల ఉపాధ్యాయుల నియామకానికి మూడవ ప్రణాళికలో ఏర్పాట్లు జరుగగలవన్నారు. సమితి ప్రాంతాలలో ఈ స్కీమును పంచాయత్ సమితులు ఇతర ప్రదేశాలలో జిల్లా పరిషత్తులు మున్సిపల్ ప్రాంతాలలో మున్సిపాలిటీలు అమలు జరుపుతవి. తెలంగాణా ప్రాంతంలో జిల్లా విద్యా శాఖాధికారులు మున్సిపల్ ప్రాంతాలలో ఈ స్కీమును అమలు పరుస్తారు.

ఈవారోత్సవ సందర్భంగా విరాళాలు సేకరింపబడి ఊరేగింపులు తీ. బడి ఈ స్కీము ప్రాధాన్యం ప్రజలకు వివరింపబడుతుంది.

డబ్బుపోయి శనిబట్టిన పెండ్లికొడుకులు

ఆగ్రా, జూన్ 15

ధోల్‌పూర్ నుండి ఇక్కడికి పెండ్లిచేసుకొనుటకై అన్ని ఏర్పాట్లతోవచ్చిన వల్లురు పెండ్లికొడుకులు తుదకు వధువుల ముఖాలనైనా చూడగలుగలేదు. నిరాశతో వారు వెళ్ళిపోవలసి వచ్చింది.

వీరు పెద్దమొత్తంలో కన్యాశుల్కాన్ని ఇచ్చి పెండ్లిఏర్పాట్లు చేసుకున్నారని వారిని డబ్బు తీసుకున్నవారు మోసగించడం జరిగిందని తెలుస్తున్నది.

ఎ.కె. గోపాలన్ నిర్ణయం

నిరశనదీక్ష కొనసాగించుటకే

పూనిక

కొట్టాయం, జూన్ 15

కేరళ ప్రభుత్వం తన న్యాయమైన కోర్కెల అంగీకరించనంత వరకుతాను నిరాహారదీక్షను విరమించేది లేదని కమ్యూనిస్టు నాయకుడు ఎ.కె. గోపాలన్ స్పష్టంచేశాడు.

ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా డా॥ఎ.ఎల్. నారాయణ నియామకం

హైదరాబాదు, జూన్ 15

ఆంధ్రాయూనివర్సిటీవైస్ ఛాన్సలర్‌గా డా॥ఎ.ఎల్.నారాయణఎం.ఎల్.సినియమింపబడినారు.

డా॥ నారాయణ విజయనగరము మహారాజా కాలేజి ప్రిన్సిపాల్‌గా యిదివరకు పనిచేసి ఉన్నారు. వైస్ ఛాన్సలర్ సెలక్షన్ కమిటీ సిఫార్సు చేసిన మూడు పేర్లలో శ్రీ నారాయణ పేరు కూడా ఒకటి.

డా॥ నారాయణను వైస్ ఛాన్సలరుగా 5 సంవత్సరాలకు గాను నియమిస్తూ రాష్ట్రగవర్నర్ ఆంధ్రా యూనివర్సిటీ ఛాన్సలర్ అగు శ్రీ భీమసేనసచార్ నేడు ప్రకటించారు.

అసోసియేటెడ్ ప్రెస్‌ఆఫ్ పాకిస్తాన్

పాక్ ప్రభుత్వ స్వాధీనం

రావల్పిండి, జూన్ 15

అసోసియేటెడ్ ప్రెస్‌ఆఫ్ పాకిస్తాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం నేడు స్వాధీనం చేసుకున్నది.

ఈవార్తాసంస్థ ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగులేదని ఇది మూసవేడేలా ఉన్నందున ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచి దీనిని స్వాధీనం చేసుకోవడమైందని పాక్ ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

ప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు

శాశ్వత ప్రాతిపదికపై మంజూరి

హైదరాబాద్, జూన్ 15

1959 నవంబర్ మొదటి తేదీకి పూర్వం ప్రభుత్వ ఉద్యోగంలో నియమించబడి ఇంటి అద్దె అలవెన్సు పొందుటకు అగ్రులయిన ప్రభుత్వ ఉద్యోగులందరికి శాశ్వత ప్రాతిపదికపై 1959 అక్టోబర్ 1 వ తేదీనుండి హౌస్ రెంట్ అలవెన్సు స్కీమును మంజూరు చేసినది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి పుత్రవియోగం

హైదరాబాద్, జూన్ 15

మాజీ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి పెద్దకుమారుడు కృష్ణారెడ్డి వయస్సు 20 సంవత్సరాలు నేటి సాయంత్రం హఠాన్మరణానికి గురి అయినాడు.

కృష్ణారెడ్డి బి ఎస్సి. విద్యార్థి. నేడు రక్తం కక్కుకున్నాడు. వైద్యచికిత్స జరిగినా పరిస్థితి క్షీణించి మృత్యువాత పడ్డాడు.

తొండను హింసించి చంపినందుకు జరిమానా

బొంబాయి, జూన్ 15

సజీవంగా ఉన్న తొండనుండి మూడు తీయడానికి ప్రయత్నించి దానిని ఆ ప్రక్రియలో చంపివేసినందుకు ఇక్కడి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు 20 రూపాయల జరిమానా విధించారు.

ఎన్నికలలో నూనె శుద్ధి కర్మాగారం

1964 లో ఉత్పత్తి ప్రారంభం

బరోడా, జూన్ 15

బరోడాకు 8 మైళ్ళు వాయవ్యంగా కలకోయిలి గ్రామంవద్ద రెండు మిలియన్ టన్నుల నూనె శుద్ధి కర్మాగారాన్ని నిర్మించేందుకు స్థల నిర్ణయం జరిగినదని అభిజ్ఞ వర్గాలవారు సూచిస్తున్నారు. ఈ నూనె శుద్ధి కర్మాగారానికై స్థల నిర్ణయాన్ని చేసేందుకు కేంద్ర నూనె మరియు ఇంధనశాఖ ఏర్పాటు చేసిన 14 గురు సభ్యుల కమిటి మూడుస్థలాల సూచనమీదట ఈ గ్రామాన్ని సెలక్టు చేసింది. 1964 లో ఈ నూనె శుద్ధి కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభం కాగలదు. కోయిలిలో కొన్ని వందల జనాభా ఉన్నది. ఉది కాంబేకు అంకలేశ్వర్ నూనె గనులకు మధ్యన కలదు. కేంద్ర ఇంధన తైల మంత్రాంగం నూనెశుద్ధి కర్మాగార నిర్మాణానికై 2200 ఎకరాల స్థలాన్ని సేకరించినది. కోయిలికి దెగ్గరి రైల్వేస్టేషన్ బజావా. ఇది మూడుమైళ్ళ దూరంలో ఉంటుంది. మాహినది దాని ఉపనది మడి కోయిలికి మూడు రెండుమైళ్ళ దూరంలో ఉంటాయి. ధువారన్ ధర్మల్ స్టేషన్ ముప్పది మైళ్ళు దెగ్గరగా ఉన్నది ఇక్కడికి.

డా॥ సుకర్నో బెల్‌గ్రేడ్ ప్రయాణం

పెకింగ్, జూన్ 15

రెండు మాసాల ప్రపంచ పర్యటనపై ఉన్న ఇండొనీషియా అధ్యక్షుడు సోకర్నో నేడు రైలు పర్యటన ముగించుకొని బెల్‌గ్రేడ్ చేరుకోడానికై మాస్కోకు వెళ్ళాడు.

ఎంట్రెన్స్; డిప్.ఓ.ఎల్; బి.ఓ.ఎల్. ఫలితాలు

ఉస్మానియా ఎంట్రెన్స్; డిప్. ఓ. ఎల్; బి.ఓ.ఎల్. ఫలితాలు 17వతేది శనివారం పత్రికలో ప్రచురింపబడును.

మానవాళిపట్ల హైద్రాబాదు రోటరీక్లబ్బు సేవలు

బోయన్‌పల్లి పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ప్రశంస

హైదరాబాద్, జూన్ 15

హైదరాబాద్ రోటరీ క్లబ్ తన ప్రత్యేకపద్ధతిలో మానవాళికి చేయుచున్న సేవలను నిన్న బోయినపల్లి పాఠశాల భవనమునకు ప్రారంభోత్సవం జరుపుతూ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రశంసించారు.

హైదరాబాదు రోటరీ క్లబ్ జిల్లా పరిషత్తు సహాయంతో ఈ పాఠశాల భవనాన్ని నిర్మించింది.

గ్రామీణ ప్రాంతాలలో సాంఘిక సేవలను చేపట్టాలని ముఖ్యమంత్రి ఈ సందర్భమున పునరుద్ఘాటించారు. సాంఘిక సేవ నగరాలలో, టౌన్‌లలో చేపట్టినట్లే అట్టి మురికి పేటలలోనే జరుగాలని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి విద్యా ప్రాముఖ్యమును వివరిస్తూ తృతీయ ప్రణాళికలో అందుకై మిక్కిలి శ్రద్ధ చూపబడిందని, విద్యా విషయంలో శ్రద్ధ చూపనట్లయితే మనకవసరమగు పరిపాలకులను, సాంకేతిక నిపుణులను తయారు చేసుకోలేమని ప్రధానికూడ అభిప్రాయపడినారని తెలిపారు.

గ్రామప్రజలు చాలా మంచివారు. వారిని ఉత్తేజపరచాలి. పట్టణ ప్రజలు గ్రామ ప్రాంతాలకువెళ్ళి వారు అభివృద్ధి చెందాల్సిన అవసరముందని బోధించిన వారుతప్పక అభివృద్ధిపథాన్నను సరిస్తారని ముఖ్యమంత్రిఅన్నారు గ్రామప్రజలు అధునాతన సౌకర్యాలను అనుభవించుటకువీలుగా సాంఘిక సంస్థలు గ్రామాలలో ఉపయోగకరమయిన పనుల చేపట్టాలని, పోలీసుశాఖ ప్రజలకు సౌకర్యాలనుకలిగించుటకెలా సహాయపడుచున్నదో అలాగు యితర ప్రభుత్వ సిబ్బందికూడ తమ విరామ సమయంలో సహకరించ వచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సందర్భమున రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ పి.ఎల్. భండారీ మాట్లాడుతూ తాము అప్పుడప్పుడు సాంఘిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. క్లబ్ ప్రధాన శివరాంపల్లి, అల్వాల్ గ్రామాలలో పిల్లల సంక్షేమ క్లినిక్‌లు ప్రారంభింపబడినవి. హైదరాబాద్ నగర సమీపమందలి కృష్ణగ్రామంలో మురికికాలువ, చిన్న పాఠశాల, ఆటస్థలం, స్త్రీ, పురుషులకు ప్రత్యేక స్నానగదులు నిర్మింపబడినవి. రామకృష్ణాపురంలో పాఠశాల విద్యార్థులను వైద్య పరీక్ష చేయించి అవసరమగు సహాయం చేయబడింది. అజీజ్‌నగర్‌లో రెండుబావులు త్రవ్వుటే కాక, బి.సి.జి. టీకాలు వేయించుట జరిగింది. ఒక సన్నరోడ్డు కూడ నిర్మించబడింది. యల్లారెడ్డిగూడెంలో వైద్యపరీక్ష చేయించి అవసరసహాయం కూడ చేయబడింది. ఈ గ్రామంలో ఒక రేడియో సెట్టుతో కూడిన ఒక రిక్రియేషన్ రూమ్ ఏర్పాటు చేయబడింది. ఇవేగాక క్లబ్ పక్షమున మరెన్నో సాంఘిక సేవలు నిర్వహించబడినట్లు శ్రీ భండారి తమనివేదికలో వెల్లడించారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి

జూన్ 18 న ఉదయం 10 గంటలకు రాంకోట్‌లోని సరోజినీదేవి హాలులో హైదరాబాద్ హిందీప్రచార సభస్నాతకోపన్యాసమిస్తారు. [illegible] రాష్ట్ర విద్యామంత్రి పట్టాభిరామారావుఅధ్యక్షత [illegible]

కోయిలిలో నూనె శుద్ధి కర్మాగారం

1964 లో ఉత్పత్తి ప్రారంభం

బరోడా, జూన్ 15

బరోడాకు 8 మైళ్ళు వాయవ్యంగా కలకోయిలి గ్రామంవద్ద రెండు మిలియన్ టన్నుల నూనె శుద్ధి కర్మాగారాన్ని నిర్మించేందుకు స్థల నిర్ణయం జరిగినదని అభిజ్ఞ వర్గాలవారు సూచిస్తున్నారు. ఈ నూనె శుద్ధి కర్మాగారానికై స్థల నిర్ణయాన్ని చేసేందుకు కేంద్ర నూనె మరియు ఇంధనశాఖ ఏర్పాటు చేసిన 14 గురు సభ్యుల కమిటి మూడుస్థలాల సూచనమీదట ఈ గ్రామాన్ని సెలక్టు చేసింది. 1964 లో ఈ నూనె శుద్ధి కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభం కాగలదు. కోయిలిలో కొన్ని వందల జనాభా ఉన్నది. ఉది కాంబేకు అంకలేశ్వర్ నూనె గనులకు మధ్యన కలదు. కేంద్ర ఇంధన తైల మంత్రాంగం నూనెశుద్ధి కర్మాగార నిర్మాణానికై 2200 ఎకరాల స్థలాన్ని సేకరించినది. కోయిలికి దెగ్గరి రైల్వేస్టేషన్ బజావా. ఇది మూడుమైళ్ళ దూరంలో ఉంటుంది. మాహినది దాని ఉపనది మడి కోయిలికి మూడు రెండుమైళ్ళ దూరంలో ఉంటాయి. ధువారన్ ధర్మల్ స్టేషన్ ముప్పది మైళ్ళు దెగ్గరగా ఉన్నది ఇక్కడికి.

Telephone: 34936. Telegrams: "TUTORIAL"

PEOPLE'S TUTORIAL COLLEGE

(The Torch-Bearers in the Filed of Tutorial Education)
Gunfoundry Road, HYDERABAD.

ANDHRA MATRIC RESULTS

FIRST CLASSES



ANIRUDH KUMAR TAHSEEN HUSSAIN RAMNIVAS

Appeared: 134 Passed: 62 Result: 47%

Sl. No.	Name	Reg. No.	Class	Sl. No.	Name	Reg. No.	Clas
1.	Anirudh Kumar	3123	I	33.	Miss. Fatima Anwar	4218	III
2.	Baldev H. Mantane	3948	I	34.	Taj Mohiuddin	4227	III
3.	Tahseen Hussain	4203	I	35.	Ram Krishna P.	4232	III
4.	T. Ram Nivas	4233	I	36.	Vijayakumar Singh	4238	III
5.	S. Amarnath	739	II	37.	Mir. Mohd. Ali	4244	III
6.	K. Y. Ahmed Shah	745	II	38.	Riaz Ahmed Tahir	4251	III
7.	Miss. Malathi V. Rao	3964	II	39.	Shahid Abidi	4252	III
8.	Syed Ahmed	3984	II	40.	S. Kareem	4254	III
9.	Md. Mahmood Khan	4004	II	41.	S. K. Mohinuddin Humayun	4255	III
10.	Syed Ali Raza	4034	II	42.	P. Nandhamany	4547	III
11.	Anwar Kamal	4035	II	43.	Miss. Asgari Abu Ayub	4964	III
12.	Miss Shahida M. Khan	4202	II	44.	G. P. Gupta	4988	III
13.	,, Nancy Bhaskar	4228	II	45.	Gurudeep Singh	4990	III
14.	Pravesh Chander	4229	II	46.	Miss Haleema (G. M.)	4993	III
15.	Miss. Shahnaz A. Haq	4234	II	47.	Admed (Md)	5024	III
16.	Ali Hussain Sabir	5130	II	48.	Miss. Nafees Fatima	5029	III
17.	Miss. R. Sunanda	743	III	49.	Ravinder Singh	5070	III
18.	,, S. Meenakshi	1043	III	50.	Iftekhar Baig	5141	III
19.	K. Narsiah	1302	III	51.	K.M. Zaffarullah	5144	III
20.	Obaidulla Khan	1823	III	52.	Mohd.DaulatYar Khan	5185	III
21.	Amoor Ibrahim H.	3944	III	53.	Mohd. Ibrahim	5193	III
22.	M. P. Sanghvi	3963	III	54.	Immamuddin Azhar	5214	III
23.	S. M. Ahuddin Hassan	3986	III	55.	M. N. Ram Kishan	5237	III
24.	Behmood A. Khan	3990	III	56.	Saleh Zubaid	5243	III
25.	Fasih A. Ansari	3992	III	57.	Akram Abbas Khan	5253	III
26.	Md, Abdus Saleem	3998	III	58.	S. M. Mazharulla Syeed	5267	III
27.	Zaffer Ali Baig	4009	III	59.	D. Divakar	5336	III
28.	Shariff Abdul	4031	III	60.	S. M. Azizullah	5533	III
29.	S. Hamid Moshin	4039	III	61.	G. S. Jayakar	5538	III
30.	Zainulabuddin	4050	III	62.	S. Saleem Abbas	5830	III
31.	Moshin Bin Hussain	4072	III				
32.	S. Ali Hussain	4191	III				

Classes for Andhra Matric and Madhya pradesh Inter have just commenced. Aligarh Matric and P. U. C. classes will begin from 15-6-61, join with confidence the most reputed, reliable and renown institution of Andhra Pradesh. Separate classes for girls, Postal tution and Affiliation a speciality.

Media provided English, Telugu, Urdu & Hindi.

Mrs. Grace George,
B Sc., B.T., Dip. Ed., M. A. (London)
Director of Studies.

Ali Mohd. Alladin,
M. A. (Edin)
Principal.

ఈక్వెడార్ విద్యావేత్త

న్యూఢిల్లీ, జూన్ 15

పాశ్చాత్య, పాశ్చాత్య సంస్కృతి విలువల పరస్పరావగాహనకు సంబంధించి యునైటెడ్ నేషన్సు విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ నిర్వహిస్తున్న ప్రధాన పథకంక్రింద ఈక్వెడార్‌కుచెందిన డాక్టర్ ఆర్ఫెడో కారిలో ఇండియాలో ప్రస్తుతం పర్యటన జరుపుతున్నారు.

జపాన్ థాయ్‌లాండ్‌లనుసందర్శించిన అనంతరం డాక్టరు కారిలో జూన్ 1వతేదీన న్యూఢిల్లీ వచ్చారు.

డాక్టరు కారిలో ఉపరాష్ట్రపతి డాక్టరు ఎస్. రాధాకృష్ణన్, లోకసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ హుకుం సింగ్, యితర ప్రముఖులను కలుసుకున్నారు. భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ యింకా ఇతర విద్యా సాంస్కృతిక సంస్థలను ఆయన సందర్శించారు. డాక్టరు కారిలో జూన్ 16వతేదీన దేశములోని యితర ముఖ్యకేంద్రాలను సందర్శించడానికి వెళ్ళినారు. జులై మధ్యలో ఆయన ఇండియానుంచి బయలు దేరుతారు.

ఒరిస్సా గవర్నర్‌తో శ్రీపట్నాయక్ చర్చలు

పూరీ, జూన్ 15

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విజయానంద పట్నాయక్ నిన్న గవర్నర్ శ్రీ వై.ఎన్. సుక్తాంకర్‌ను కలిసి అరగంటసేపు చర్చించారు. ఈ చర్చలు లాంఛన ప్రాయ ధోరణిలో సాగాయని తెలుస్తున్నది.

గవర్నర్‌తో విందునకయి వచ్చిన శ్రీ పట్నాయక్ ఆయనతోనే 3 గంటలపాటున్నారు. తేనీరు పుచ్చుకొని శ్రీ పట్నాయక్ వెళ్లారు.

చైనా విదేశాంగ విధానంలోని ఆరుసూత్రాలు

చౌఎన్‌లై వివరణ

పెకింగ్, జూన్ 15

పశ్చిమం చైనాలో పర్యటిస్తున్న ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నోకు గతరాత్రి విడ్కోలు విందు కావిస్తూ చైనాప్రధాని చౌఎన్ లై శాంతియుత సహజీవన విధానమే చైనావిదేశాంగ విధాన ప్రాతిపదికలని పేర్కొన్నాడట. ఆగ్నేయాసియాలో శాంతి ప్రాంతం విస్తరించడమే తమ ఆశయమని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తున్నది. చైనా- ఇండోనీషియాల స్నేహ సంబంధాలనుకూడా ఆయన పేర్కొన్నాడు.

చౌఎన్‌లై తన ప్రసంగంలో యీ దిగువ ఆరు అంశాలనుకూడా ప్రస్తావించాడు.

(1) తటస్థ స్వతంత్ర లావోస్‌లో అంతర్జాతీయ పరిశీలనకై ఏ దేశమూ సైనికుల్ని పంపడం చైనాకు సమ్మతి కాదు. (2) అల్జీరియాకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించాలి. (3) ఐక్యరాజ్యసమితిద్వారా కాంగోకు అమెరికా దళాలు పంపబడరాదు (4) అంగోలా ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని చైనా బలపరుస్తున్నది (5) క్యూబా జాతీయ స్వాతంత్ర్య సమగ్రతల్ని ప్రతిదేశమూ గుర్తించాలని చైనా కోరుతున్నది. (6) కొరియా, వియట్నాం, జర్మన్ ప్రజల భిన్న భాగాల విలీనీకరణ ఉద్యమాన్ని చైనా బలపరుస్తున్నది.

ఆరవ పర్యాయం హిమాలయా ప్రాంత క్షేత్రయాత్ర

శ్రీ యశ్వంత సిన్హా విజయవంతమయిన పూనిక

హైద్రాబాద్, జూన్ 15

ఆరవపర్యాయం హిమాలయా ప్రాంతపుణ్యక్షేత్రయాత్రనుజరిపి శ్రీ యశ్వంతసిన్హా హైద్రాబాదుచేరారు. ఈసారి శ్రీ సిన్హా యమునానది పుట్టుకస్థలమయిన జంబోత్రి, గంగానది జన్మస్థలిఅయిన గంగోత్రి దర్శించారు వీరు యీ యాత్రలో 164 మైళ్ళు పాదయాత్రచేశారు.

హృషికేశ్‌లో శ్రీ యశ్వంత సిన్హా స్వామి శివానందను కూడా సందర్శించారు. యోగవేదాంత ఫారెస్టు అకాడమీవారు శ్రీ సిన్హాకు గల యోగాసన ప్రజ్ఞను గుర్తించి యోగాసన రత్న అనుసనదును ప్రసాదించారు.

శ్రీ యశ్వంతసిన్హా మునుపు జరిపిన హిమాలయా ప్రాంత యాత్రల సందర్భంగా అమరనాథ్ (కాశ్మీర్), బదరీనాథ్ (నేపాల్), బదరీనారాయణ (యు. పి.), కైలాస మానస సరోవర్ టిబెట్‌లను సందర్శించి ఉన్నారు.

(మా. వి.)

ప్లవ సం॥ జ్యేష్ఠ శు॥ తదియ
సా. 3-49 సూర్యోదయం ఉ. 7-1
సా. వ 4-0 మొ: 5-48 వరకు
(శాలివాహన శకము: 26-3-1883)
16-6-1961 శుక్రవారము

"కలుగున్ దోషమి యమవసం గలుగునె యంతటన యమృత కరునకు నాశం బఘపర వస్తువునకుం గలదె యభావం బు మనసు గాననికలుచన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

16 జూన్ 1961

శుక్రవారము

ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభలు

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ద్వితీయ రాజకీయ మహాసభలు యీసారికూడా తెలంగాణంలోనే జరుగుతుండడం ముదావహం. భువనగిరి నగరం చారిత్రక ప్రాధాన్యము, రాజకీయ చైతన్యముకల నగరం. ఒకప్పుడు కమ్యూనిస్టుశక్తుల కేంద్రస్థానముగా పేరు పొందినప్పటికీ యీనాడు ప్రజాస్వామ్య శక్తుల కూడలియై కాంగ్రెసు ఆశయ పథంలో యువజనుల సారథ్యములో నడుస్తున్న భువనగిరిలో ప్రదేశ్ కాంగ్రెసు ద్వితీయ మహాసభలు 19, 20, 21 తేదీల్లో అతి ప్రధాన సమస్యల మధ్య జరుగబోతున్నాయి. రానున్న ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయ సంరంభం, గోదావరీ కృష్ణా నదీ జలాల వివాదోద్యమం, కాంగ్రెసు అంతరంగిక సైకమత్య సాధన ద్వారా దేశ సమస్యా పరిష్కారావశ్యక స్థితి - యీ త్రేతాగ్నుల మధ్య భువనగిరిలో జరుగనున్న యీ మహాసభలకు అధిక ప్రాముఖ్యం ఉన్నదని వేరే చెప్ప నవసరంలేదు.

1959 ఏప్రిల్ నాల్గోవారములో మొదటిరాష్ట్ర కాంగ్రెసు రాజకీయ మహాసభలు ఖమ్మములో జరిగిననాటికీ యీనాటికీ మధ్య రాష్ట్రంలో కాంగ్రెసు వ్యవస్థ ఎంతగానో ప్రగతిని సాధించింది. ఖమ్మంసభల సమయంలో రాష్ట్రంలో అధికార వికేంద్రీకరణ పథకం అమలు జరుగడం ప్రారంభమై కొన్ని సమితులు ఏర్పడ్డాయి. ఈ నాటికీపథకం సంపూర్ణంగా విస్తరించి అనుభవపూర్వక నిదర్శనంగా నిలుస్తున్నది. కాబట్టి భువనగిరి రాజకీయ మహాసభల్లో పంచాయతీరాజ్య పథకఫలితాల్ని కాంగ్రెసు కార్యకర్తలు సమీక్షించుకొని నిర్దుష్టంగా సత్ఫలిత ప్రదాయకంగా అధికార వికేంద్రీకరణను విజయవంతం కావించడానికి కంకణధారులు కాగలరని ఆశించవచ్చు. రాష్ట్రంలోని 14 వేల పంచాయతీల్లోను కాంగ్రెసు పార్టీ ప్రాతిపదికపై పోటీ చేయకపోయినప్పటికీ గెలిచిన వారిలో 90 శాతం కాంగ్రెసువారేనని స్పష్టం కావడంతో పంచాయతీ రాజ్య నిర్వహణలో కాంగ్రెసువారి గురుతర బాధ్యత వెల్లడి అవుతున్నది. కాంగ్రెసు ఆశయ తీర్మానానుగుణంగా యీ పంచాయత్ రాజ్యపథకాన్ని ప్రభుత్వంఅమలు పరచినప్పుడు,దానిలో 90 శాతం కాంగ్రెసు గెలుపొంది ప్రజాప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆ పథకపు విజయం దానినిర్దుష్ట నిర్వహణ కాంగ్రెసుకు కీర్తిప్రతిష్ఠలు తేకమానవు. రాష్ట్రంలో 20 జిల్లా పరిషత్తుల అధ్యక్షులూ కాంగ్రెసువారే, తెలంగాణలో యిటీ'ల జరిగిన 17 మున్సిపాల్టీల ఎన్నికల్లో పార్టీ ప్రాతిపదికపై కాంగ్రెసు పోటీ చేయకపోయినప్పటికీ 14 మున్సిపాల్టీల్ని కైవసం చేసుకోగలిగింది. ప్రజాస్వామ్య పరిపాలనా రంగంలో కాంగ్రెసు ప్రజలతో సన్నిహిత మౌతూ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజల్ని అభ్యుదయ పథంలో నిలుపవలసిన ఆవశ్యకతను పూర్తి చేయడానికి యీ ప్రదేశ్ కాంగ్రెసు ద్వితీయ రాజకీయ మహాసభలు ఉద్బోధకం కాగలవని ఆశిస్తున్నాం.

ఇక పోతే యావత్తు రాష్ట్రాన్ని ఆందోళన పరుస్తున్న సమస్య నదీ జలాల సమస్య. ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, అఖిల భారత జాతీయ కాంగ్రెసు ప్రస్తుతాధ్యక్షులు నగు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు యీ రాజకీయ మహాసభలను ప్రారంభించగల యీతరుణంలో నదీ జలాల వివాదం మీద ఒక స్పష్టమైన విధానాన్ని రూపొందించడం అవసరం. ఖమ్మంలో మొదటిమహాసభలు జరిగినప్పుడు కూడా శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను ప్రణాళికలో చేర్చాలని అభ్యర్థిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం చేసిఉంది. కాగా యీ ప్రాజెక్టుల సమస్య నాటినుండి నానుతున్నదే. ఈనాడది అపరిష్కార స్థాయి నుండి అపకార స్థాయికి చేరుకోడంతో రాష్ట్ర ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెసు సంస్థలోని వారెవ్వరూ కూడా యీ నదీ జలాల వివాదం విషయమై భిన్నాభిప్రాయాలు చూపడం లేదు. తమ రాష్ట్ర పర్యటనలో కాంగ్రెసు అధ్యక్షులు అనేక ప్రదేశాల్లో రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టుల విషయమై ఎట్టి అన్యాయము జరుగకుండా చూడగలమని హామీ పలికినట్లు పత్రికలలో వెల్వడిన వార్తల వలన కొంత ఆశాభావ మేర్పడినది. భువనగిరిలో జరుగనున్న ప్రదేశ్ ద్వితీయ రాజకీయమహాసభలు యీ ఆశాభావమును పరిపోషించగలవిగా కార్యసాధనకు పూనుకోగలవిగా రూపొందవలసి ఉంటుంది,

మరో ముఖ్య విషయం, కాంగ్రెసు రానున్న ఎన్నికల్లో విజయసాధనకై తీసుకోవలసిన జాగ్రత్తలు. దానికి ప్రాథమిక ప్రాతిపదిక అభ్యర్థుల నిర్ణయం. ఈఅంశం కాంగ్రెసు వారిలో చాలవేడిని కలిగించగల అంశమే. దేశ సమైక్యత దృష్ట్యా కాంగ్రెసు కొంత నిగ్రహంతో ప్రవర్తించి యీ అభ్యర్థి నిర్ణయ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోడానికి పూనుకోవాలి. రాష్ట్ర కాంగ్రెసులో సమైక్యత సాధించబడి అభ్యర్థి నిర్ణయాలకు సుముఖమైన అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి యీ ద్వితీయ రాజకీయ మహాసభలు ఎంతైనా ఉపయుక్తం కావాలి. ఒరిస్సా మధ్యంతర ఎన్నికలందు కాంగ్రెసు సాధించిన అఖండ విజయంవల్ల లభించగల ఉత్సాహంతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తలు మన రాష్ట్రంలో అభ్యర్థి నిర్ణయాల సమస్యను రచ్చకెక్కించకుండా కాంగ్రెసులో నిసమైక్యతకు చిహ్నప్రాయంగా తయారు చేయగలరని ఆశిస్తున్నాం.

ఈ రాజకీయ మహాసభల సందర్భంగా యువజన మహాసభలు, మహిళా మహాసభలు కూడా జరుగనున్నాయి. కాంగ్రెసు సర్వతోముఖ పుష్టికి అవసరమైన యీవిభాగాలు కాంగ్రెసు ఆశయ వ్యాప్తికి నిర్వహణకు అనుబంధ శక్తులుగా కృషి చేయడానికి కంకణధారణ చేయాలి. మద్యపాన నిషేధం విజయవంతం కావించడానికి యీరెండు విభాగాలు నైతిక రంగంలో ఎంతైనా పని చేయగల అవకాశం ఉంది.

భువనగిరిలో జరుగబోతున్న యీ మహాసభల స్థలానికి స్వర్గీయ జమలాపురం కేశవరావు స్మారక చిహ్నంగా కేశవ నగర్ అని నామకరణం చేయడం సమంజసంగా ఉంది. స్వర్గీయ జమలాపురం కేశవరావు తెలంగాణ కాంగ్రెసు వీరుడు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ ప్రథమ, ద్వితీయ మహాసభలు తెలంగాణలోనే జరుగుటనుబట్టి రాష్ట్ర కాంగ్రెసు ప్రగతికి తెలంగాణ నిర్వహించుతున్న ప్రముఖ పాత్ర ద్యోతకం కాగలదు, కార్యకర్త లీప్రాధాన్యమునకు అర్హమైన రీతిని వ్యవహరించి మహాసభల్ని విజయవంతం చేయగలరనీ తత్రాపి యీమహాసభల ద్వారా రాష్ట్ర రాజకీయార్థిక ప్రయోజనాలను పరిరక్షించడం కోసం దృఢ ప్రతిజ్ఞను గైకొనడం జరుగగలదనీ సహజమైన మా కోర్కెను వెల్లడిస్తున్నాం.

జెనీవా సమావేశ విజయసూచనలు

శ్రీ కృష్ణమీనన్ ప్రకటన: జూరిచ్‌లో లావోస్ నాయకత్రయం సమావేశంకానున్నందుకు హర్షం

న్యూఢిల్లీ, జూన్ 15

లావోస్ సమస్యా పరిష్కారానికై జెనీవాలో సాగుతున్న 4 రాజ్యాల సమావేశములో ఏదో ఒక ఒప్పందం కుదిరే అవకాశాలు, సూచనలు కనిపిస్తున్నాయని భారత రక్షణమంత్రి శ్రీ వి- కె- కృష్ణమీనన్ యీ ఉదయం అన్నారు.

భారత ప్రతినిధి వర్గ నాయకుడుగా జెనీవా సమావేశానికి హాజరై శ్రీ మీనన్ యీ ఉదయమే ఢిల్లీకి తిరిగి వచ్చారు.

జెనీవాసమావేశంలో భారతదేశం ఇదమిత్థమైన ప్రతిపాదన మేమీ చేయలేదనీ లావోస్ సమస్యా పరిష్కారం సాధించడానికి వీలైనమార్గములోఒక సాధారణ పద్ధతిని సూచించిందనీ శ్రీ మీనన్ అన్నారు.

లావోస్‌లోని మూడు పక్షాల నాయకులు ప్రిన్స్‌బోనోం, ప్రిన్స్‌సౌవన్న ఫౌమా, ప్రిన్స్‌సౌఫన్నవాంగ్‌లు జూరిచ్‌లో సమావేశం కావడానికి సమ్మతిని ప్రకటించడం శుభోదర్కమైన విషయమని కూడా శ్రీమీనన్ వ్యాఖ్యానించారు.

లావోస్ కమిషన్ కృషిని పేర్కొంటూ శ్రీ మీనన్ కమిషన్ తన నివేదికలలో యుద్ధవిరమణ ఉల్లంఘనల్ని పేర్కొన్నప్పటికీ అది యుద్ధ విరమణ వైఫల్యానికి సూచకమని మాత్రం తెలుపలేదని స్పష్టపరిచారు. లావోస్‌లోని మూడు పక్షాలవారూ కమిషన్‌తో సహకరించడానికి అమోదించడం మంచి విషయమేనని శ్రీ మీనన్ యీ సందర్భంగా ప్రస్తావించారు.

అసలు జెనీవా సమావేశం భగ్నం కాలేదన్నదే ఒక ఘన విషయమని కూడా శ్రీ మీనన్ అన్నారు.

జూరిచ్‌లో లావోస్ నాయకత్రయం శనివారంనాడు సమావేశం కాబోతున్నారు. లావోస్ ఆంతరంగిక పరిస్థితిని ఇతర వ్యవహారాల్ని వారు చర్చిస్తారు. లావోస్‌సమైక్యతా సమగ్రతల్ని పరిపోషించేందుకు లావోస్‌లో జాతీయ ప్రభుత్వం ఏర్పాటు కావాలా లేక మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు కావాలా అన్న సమస్యను యీనాయకత్రయం తేల్చుకుంటారు.

లావోస్ ఆంతరంగిక పరిస్థితులలో పరాయిజోక్యాన్ని లేకుండా చేయడమే జెనీవా సమావేశ ప్రధానలక్ష్యమని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

ఢిల్లీకి చేరిన వెంటనే శ్రీ మీనన్‌కు విమానాశ్రయంలో డిప్యూటీ రక్షణ మంత్రులు సర్దార్ సూరజిత్ సింగ్ మజీదియా, శ్రీ కె. రఘురామయ్య తదితరులు స్వాగతమిచ్చారు.

జెనీవా సమావేశం వివరాలు

జెనీవా, జూన్ 15: జెనీవా సమావేశంలో నిన్న తటస్థ వాద మాజీ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫౌమా మొట్టమొదటిసారిగా ప్రసంగిస్తూ మాగడ్డ మీద విదేశీ స్థావరాల్నిగాని విదేశీ సేనల్నిగాని సహించలేమని ప్రకటించాడు. శాంతి, తాటస్థ్యం, ప్రాదేశిక సమగ్రత మాకు ప్రధానమనీ ఏసైనిక ఒప్పందాలలోను మేము చేరబోమనీ కూడా ప్రిన్స్ సౌవన్నఫౌమా అన్నాడు.

జూరిచ్ సమావేశం ఫలితముగా జెనీవా సమావేశానికి లావోస్ తరపున ఒకే ఒక ప్రతినిధివర్గాన్ని పంపే అవకాశం ఉండగలదన్నఆశాభావాన్ని కూడా ప్రిన్స్ సౌవన్న ఫౌమా గతరాత్రి వెల్లడించాడు. ప్రిన్స్‌సౌఫన్నవాంగ్ కూడా అతనిప్రక్కనే కూర్చున్నాడు. అంతర్జాతీయ ప్రతినిధులందరికీ తమ అభిప్రాయాలు తెలుపడానికి తాము జెనీవాసభకువచ్చామని ఆతడు తెలిపాడు.

ఫలక్‌నుమా- బొలారం మధ్య 8 కొత్త రైళ్లు

15వ తేదీ నుండి ప్రారంభం

హైద్రాబాదు, జూన్ 15

సికింద్రాబాద్ మీటర్‌గేజ్ సెక్షన్‌లో ప్రయాణీకులరద్దీ ఎక్కువైనందున ఎక్కువ రైళ్ళను ఏర్పాటుచేయాలని నికింద్రాబాదు సెక్షన్ అధికారులు ఆలోచించారు.

తత్ఫలితంగా ఫలక్‌నుమా-సికింద్రాబాదు-బొలారంల మధ్య 8 సబర్బన్ రైళ్లు అదనముగా నడపడానికి ఏర్పాట్లు జరిగాయి.

ఈ రైళ్ళు 15వ తేదీ నుండి ప్రారంభమౌతున్నాయి.

లియొపాల్డ్‌విల్‌లో కాంగో పార్లమెంటు సమావేశం

కాంగో దళాల్ని తొలగించి సమితి దళాల్ని నిలుపాలని గిజెంగా ప్రభుత్వ ప్రతినిధుల కోర్కె-

లియొపాల్డ్‌విల్, జూన్ 15

కాంగో పార్లమెంటు లియొపాల్డ్‌విల్‌లో సమావేశమైతేతూర్పుకాంగో ప్రతినిధులు వచ్చి పాల్గొడానికి అంగీకారం తెలుపబడిందని విశ్వసనీయ వర్గాలద్వారా వెల్లడయింది. గిజెంగా ప్రభుత్వ మంత్రులిరువురు ప్రస్తుతము కాంగో పార్లమెంటు సమావేశము గురించి లియొపాల్డ్‌విల్‌లో చర్చలు జరుపుతున్నవిషయం పాఠకులెరిగినదే

అయితే కాంగోదళాలన్నీ లియొపాల్డ్‌విల్‌నుండి తొలగింపబడి పార్లమెంటు సభ్యుల భద్రతకై 10 వేల మంది సమితి సైనికుల్ని లియొపాల్డ్‌విల్‌లో నిలుపాలని గిజెంగా ప్రభుత్వ మంత్రులు కోరారు.

బ్రిటన్ నుంచి రష్యాకు చక్కెర ఫ్యాక్టరీ యంత్రాలు

పౌ 7,500,000 విలువగలవి పంపించుమని రష్యా కోరిక

లండన్, జూన్ 15

రెండు బీట్-చక్కెర ఫ్యాక్టరీలకు కావలసిన యంత్రపరికరాలన్నింటినీ, పౌ 7,500,000 లు చేసేవి సప్లయి చేయవలసినదిగా వికర్స్ - బూకర్స్ అనే బ్రిటిషు సంస్థను మాస్కోలోని టెక్నోమాషింపోర్టు అనే సంస్థ కోరినది.

బ్రిటన్‌లో తయారయ్యే ఉన్ని దుస్తులకుకూడా సోవియట్ రష్యాలో గిరాకీ ఉన్నది మాస్కోలో ఇటీవల జరిగిన బ్రిటిష్ వాణిజ్య సంతలో పౌ 325,000 ల బ్రిటిష్ ఉన్ని వస్త్రాలకు ఆర్డర్లు వచ్చినవట.

కొత్త ప్రచురణలకు న్యూస్‌ప్రింట్ సప్లయి

న్యూఢిల్లీ, జూన్ 15

1961 ఏప్రిల్ నుంచి 1962 మార్చిలోగా కొత్త వార్తాపత్రికలను ప్రచురించదలచుకున్నవారికి స్వదేశ విదేశ న్యూస్‌ప్రింటు కొన్ని నిర్దిష్ట షరతులకు లోబడి కేటాయించబడుతుందని కేంద్ర వాణిజ్యపారిశ్రామిక మంత్రిత్వ శాఖ మొన్ననొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. అందులో ఇంకా ఇలావుంది:-

విదేశ మారకద్రవ్యం యిబ్బందుల కారణంగా, న్యూస్‌ప్రింట్ సప్లయిపై నిర్బంధాలు విధించవలసివచ్చింది. అందువల్ల వార్తాపత్రికలను వెలువరించే సంస్థలకు వాటి కనీసఅవసరాలను బట్టి స్వదేశ, విదేశ న్యూస్‌ప్రింట్‌ను కేటాయించవలసివచ్చింది. న్యూస్‌ప్రింట్ కొరతగా వున్నందువల్ల. కొత్త వార్తాపత్రికలనూ, పత్రికలనూ వెలువరించదలచుకున్న ప్రచురణకర్తలూ, ముద్రాపకులూ తమ ప్రచురణకు న్యూస్‌ప్రింట్ లభ్యం కాగలదోలేదో ముందుగానే న్యూఢిల్లీలోని ఎగుమతి, దిగుమతులశాఖ చీఫ్ కంట్రోలర్‌కు వ్రాసి తెలుసుకోవాలి.

ఆ చిరునామాకు దరఖాస్తులుచేరిన తరువాత, న్యూఢిల్లీలోని ఎగుమతి, దిగుమతులశాఖ చీఫ్ కంట్రోలరు వార్తాపత్రికల రిజిస్ట్రారుతో సంప్రదించి, ఆ విషయము పరిశీలిస్తారు. న్యూస్‌ప్రింట్ లభ్యమయ్యే విషయమై ఎగుమతి, దిగుమతులశాఖ చీఫ్‌కంట్రోలరు వద్దనుంచి సమాచారం తెలుసుకోకుండా కొత్త వార్తాపత్రికలనూ, పత్రికలనూ ప్రచురించిన ఎడల, వాటికి స్వదేశీ న్యూస్‌ప్రింట్ లభ్యమవుతుందనిగానీ, లేదా విదేశాల నుంచి న్యూస్‌ప్రింట్ దిగుమతి అనుమతించబడుతుందని గానీ హామీలేదు.

ఒరిస్సా ఎన్నికల్లో కాంగ్రెసు విజయకీలకం

శ్రీ నిత్యానంద కానుంగో వ్యాఖ్య

భోపాల్, జూన్ 15

